Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి సెల్ : 9440815774

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 195 | Saturday : 12.07.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :195 | శనివారం 12 జూలై 2025 | వెల : 3 | పేజీలు : 4

- రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ షురూ
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర మంత్రిమండలి ఆర్డినెన్స్‌కు ఆమోదం
- ప్రతి మండలంలో ఐదు ఎంపీటీసీ స్థానాల పునర్విభజన గురువారంతో ముగిసింది.
- ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఆ తర్వాత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోంది
- తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం
- సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం




# సర్పంచ్ ఎన్నికలకు కసరత్తు షురూ

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర మంత్రిమండలి ఆర్డినెన్స్‌కు ఆమోదం తెలిపింది, దీంతో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ షురూ అయింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే సిబ్బంది శిక్షణ, పోలింగ్ కేంద్రాల ఎంపిక పూర్తి చేసింది. ప్రతి మండలంలో ఐదు ఎంపీటీసీ స్థానాల పునర్విభజన గురువారంతో ముగిసింది. 12,777 గ్రామ పంచాయతీలు, 5,982 ఎంపీటీసీ, 585 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఆ తర్వాత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోంది.తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ మేరకు తీర్మానాన్ని ఆమోదించారు. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. కొత్త - మిగతా3లో

### అయ్యా రేవంత్.. 400 ఏళ్ల కింద

## కట్టిన ప్రాజెక్ట్‌లు నీవేనా?

- దేశానికి స్వాతంత్ర్యం రాకముందు కట్టిన ప్రాజెక్టులను రేవంత్ రెడ్డి ఖాతాలో వేసుకున్నారని
- నీళ్ల విషయంలో కాంగ్రెస్ తెలంగాణకు అన్యాయం చేసింది
- 50ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీవి.. అవే మోసాలు, అవే అబద్ధాలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న చెప్పినవన్నీ అబద్ధాలే
- 'ప్రజా భవన్‌లో కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాదు.. కవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

దేశానికి స్వాతంత్ర్యం రాకముందు కట్టిన ప్రాజెక్టులను రేవంత్ రెడ్డి ఖాతాలో వేసుకున్నారని ఎద్దేవా చేశారు మాజీ మంత్రి హరీష్ రావు. నీళ్ల విషయంలో కాంగ్రెస్ తెలంగాణకు అన్యాయం చేసింది. 50ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీవి.. అవే మోసాలు, అవే అబద్ధాలు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న చెప్పినవన్నీ అబద్ధాలేనని మండిపడ్డారు. చంద్రబాబు

## హెచ్‌సీఏ స్కామ్.. రంగంలోకి ఈడీ

- హెచ్‌సీఏలో కోట్ల రూపాయలు గోల్‌మాల్ జరిగిందనే ఆరోపణల నేపథ్యంలో ఈడీ ఫోకస్
- హెచ్‌సీఏపై నమోదు చేసిన కేసు వివరాలు ఇవ్వాలని సీఐడీకి ఈడీ లేఖ
- ఎఫ్ఐఆర్, రిమాండ్ రిపోర్టు, కేసు వివరాలు, వాంగ్మూలాలు ఇవ్వాలని కోరింది
- సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ ఈసీఐఆర్ నమోదు

## మనదేశానికి బలమైన ఆర్థిక వనరు జనాభానే



- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- ఒకప్పుడు జనాభా ఎక్కువ ఉన్న దేశాలను చులకనగా చూసేవారు
- ఇప్పుడు ఏ దేశంలో జనం ఉంటే వారికే ఎక్కువ గౌరవం దక్కుతోంది
- ప్రపంచంలో ఎక్కువ జనాభా ఉన్న దేశం భారతదేశం
- మన దేశంలో సుమారు 143 కోట్లమంది ఉండగా.. చైనా జనాభా 130 కోట్లు
- 'రాబోయే రోజుల్లో లోక్‌సభ సీట్లు పెరుగుతాయి
- దక్షిణాదిలో జనాభా పెరగకపోవడంతో లోక్‌సభ సీట్లు తగ్గుతాయి
- జనాభా నియంత్రణ చేయాలంటే అమ్మాయిలు చదువుకోవాలి

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

భారతదేశానికి బలమైన ఆర్థిక వనరు జనాభానే అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. 'దేశమంటే మట్టి కాదోయ్.. దేశం అంటే మనుషులోయ్' అని గురజాడ అప్పారావు చెప్పారని ముఖ్యమంత్రి గుర్తుచేసుకున్నారు. ఆయన స్ఫూర్తిని అర్థం చేసుకుని మనం ముందుకెళ్లాలని సూచించారు. ఏపీ సచివాలయంలో ఇవాళ (జులై 11, శుక్రవారం) ప్రపంచ జనాభా దినోత్సవ సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. ఏపీలో జనాభా పెరుగుదలపై ఫోకస్ చేశామని చెప్పుకొచ్చారు. - మిగతా3లో



## భారత్‌కు నష్టం కలిగిందని రుజువు చేయగలరా?

- సరిహద్దుకు దూరంగా పాకిస్థాన్‌లోపల ఉన్న తొమ్మిది ఉగ్ర స్థావరాలను టార్గెట్ చేశారు
- అందులో ఒక్క టార్గెట్ కూడా మిస్ కాలేదు
- భారత్‌కే నష్టం జరిగిందంటూ విదేశీ మీడియా అసత్య కథనాలు ప్రసారం చేసింది.
- జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ కీలక వ్యాఖ్యలు



## బీహార్‌లో ఓట్ల చోరీకి కుట్ర

- ఈసీపై రాహుల్ విమర్శలు
- బీజేపీ వింగ్‌గా ఈసీఐ పని చేస్తోంది
- మహారాష్ట్రలో చేసినట్టే బీహార్‌లోనూ ఎన్నికల చోరీకి ప్రయత్నాలు చేస్తున్నారు
- ఎన్నికల చోరీకి ఈసీ కొత్త కుట్ర

## భారీ భవనాల నిర్మాణంలో పర్యావరణానికి పెద్దపీట వేయాలి



- గత ఆర్థిక సంవత్సరంలో నిర్మాణ రంగం 11.97 శాతం వృద్ధి రేటును నమోదు చేసి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రూ.80,000 కోట్లకు పైగా ఆదాయాన్ని సమకూర్చింది
- హైదరాబాద్‌లో 100 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తున్న భవనాల సంఖ్య 200పైగానే ఉన్నాయి
- మరో 250 భవన నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న వాతావరణ మార్పులు, పట్టణీకరణ, కాలుష్యం, కర్బన ఉద్గారాల పెరుగుదల వంటి ఎన్నో సమస్యలకు పర్యావరణహిత నిర్మాణాలు పరిష్కారం చూపుతాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఆ దిశగా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని, ఈ ప్రయాణంలో భాగస్వాములు కావాలని సివిల్ ఇంజినీర్లను కోరారు. అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్, హైదరాబాద్ శాఖ - మిగతా3లో

## 22 మంది మావోయిస్టుల లొంగుబాటు

- మావోయిస్టుల విజ్ఞప్తిని కేంద్ర ప్రభుత్వం పక్కన పెట్టిన సంగతి తెలిసిందే.
- మావోయిస్టులు లొంగిపోవాల్సిందేనని, లేకపోతే ఏరివేత తమ ముందున్న లక్ష్యమని హెచ్చరించిన కేంద్రం
- గత ఏడు నెలల్లో 310కి పైగా లొంగిపోయిన మావోయిస్టులు





## భాజపా నాయకత్వంలో వ్యవస్థలు అతలాకుతలం

- భాజపా ప్రభుత్వం ప్రజల హక్కుల్ని కాలరాస్తోంది
- తమ హక్కుల కోసం దళితులు, ఆదివాసీలు, యువత ఎలా పోరాడాలో తెలుసుకోవాలి
- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

## రాజాసింగ్ రాజీనామా ఆమోదం

- రాజాసింగ్‌ను ఇక భరించడం కష్టమని బీజేపీ డిసైడయిందని అనుకోవచ్చు
- ఎమ్మెల్యే పదవికి ఆయన రాజీనామా చేస్తారా లేదా అన్నదానిపై స్పష్టత లేదు
- ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ ప్రకటన విడుదల



## ఒక్క కూటమి ఎమ్మెల్యే అయినా రైతుల్ని పరామర్శించాడా?

- రైతుల కష్టాలను పట్టించుకోని కూటమి ప్రభుత్వం..
- వాళ్లను పరామర్శించడానికి వెళ్తున్న వైఎస్ జగన్‌ను మాత్రం అడ్డుకునే ప్రయత్నాలు
- కూటమి సర్కార్ రైతులను పట్టించుకోవడం లేదు
- మామిడి, పొగాకు, మిర్చి రైతులకు గిట్టుబాటు ధర లేదు
- రైతులు నిలదీస్తున్నా ఈ ప్రభుత్వానికి కనిపించడం లేదా?




**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, గుంటూరు**

రైతులను ఏమాత్రం పట్టించుకోని కూటమి ప్రభుత్వం.. వాళ్లను పరామర్శించడానికి వెళ్తున్న వైఎస్ జగన్‌ను మాత్రం అడ్డుకునే ప్రయత్నాలు చేస్తోందని వైఎస్సార్‌సీపీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు పేర్ని నాని మండిపడ్డారు. బంగారుపాళ్యం పర్యటన సందర్భంగా కూటమి ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై శుక్రవారం తాడేపల్లిలోని - మిగతా3లో

# సేవకు ప్రతిరూపం బొజ్జల కుటుంబం

**డా.జి.దశరధాచారి ,మిన్నల్ రవి**



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 11:**
శ్రీకాళహస్తి సుమారు ఏడు దశాబ్దాలుగా రాష్ట్ర రాజకీయాలలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న శ్రీకాళహస్తి నియోజకవర్గ శాస నసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కుటుంబం సేవకు ప్రతిరూపంగా నిలిచిందని తెలుగుదేశం పార్టీ నాయకులు డా. జి.దశరధాచారి, మిన్నల్ రవిపేర్కొన్నారు. మాజీ మంత్రి, స్వర్గీయ బొజ్జల గోపాల కృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం వారి స్వగృహంలో పలువురు కలిసి శుభా కాంక్షలు తెలియజేశారు.శ్రీకాళహస్తినియో జకవర్గంలో గల వేలాదిమంది ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సేవే పరమావధిగా భావించే బృందమ్మ శ్రీవేంక టేశ్వరస్వామి వారి దారుశిల్పాన్ని దశర ధాచారి, రవిలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, వన్నియ కుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి డైరెక్టర్ మిన్నల్ రవి,బిసి విభాగంరాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, క్లస్టర్ ఇన్ఛార్జి పేట బాలాజీ రెడ్డి, శ్రీకాళహస్తి పురపాలక సంఘం మాజీ కౌన్సిలర్ డా.నివేదిత మోరె, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ముని రాజా యాదవ్, పరిశీలకుడు శివ, పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, తిరుపతి పార్లమెంటు నాయకులు బీమా ల భాస్కర్,మణి,రామచంద్రయ్య,కుమార్ ప్రకాష్,మహేష్ అనిత,సుమతి, మల్లీశ్వరి,సుజాత తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి లో జాబ్ మేళాలో పాల్గొన్న యువతీ, యువకులు





**శ్రీకాళహస్తి,ఎచిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 11:**
శ్రీకాళహస్తి శుక్రవారం తెలుగుదేశంపార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అందులో భాగంగానే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, ఆధ్వర్యంలో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, శాసన సభ్యులు, శ్రీకాళహస్తి నియోజకవర్గం వారి యొక్క సహాయ సహకారాలతో శుక్రవారం ప్రభుత్వమహిళ డిగ్రీకళాశాల, సహకారం అధ్యక్షతన శ్రీకాళహస్తి నందు మెగాజాబ్ మేళా నిర్వహించడం జరిగినది. ఈ మెగా జాబ్ మేళాకార్యక్రమం లో ముఖ్యఅతిథులుగా బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి శాసన సభ్యులు మెగాజాబ్ మేళాను జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి మెగాజాబ్ మేళాను ఉద్దేశించిమాట్లాడుతూ ముఖ్య మంత్రి 20 లక్షలు ఉద్యోగాలలో భాగంగా ఇక్కడ ఈరోజు మెగా జాబ్ మేళా నిర్వహించడం చాలా సంతోషంగాఉందని తెలియజేశా రు. ఈ మెగా జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన వారికి 12000/- నుంచి 20000/- వరకు వేతనసదు పాయం కలదు అని తెలియజేశారు. అదేవిధంగా ఉద్యోగం లో సెలెక్ట్ కాని వారికి త్వరలో నైపుణ్యాభివృద్ధి సంస్థద్వారా ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి అవ కాశాలు కల్పిస్తాను అని తెలియజేశారు. స్థానిక శాసన సభ్యులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో స్కిల్ కాలేజీప్రారం భమవుతుంది అందులో కూడా స్కిల్ డెవల ప్మెంట్ సెంటర్ పెట్టబోతున్నాము అని గౌరవ స్థానిక శాసనసభ్యులు తెలియ జేశారు. అదేవిధంగా మన శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రతి 90 రోజులకు ఒకసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా ఒక మెగా జాబ్ మేళా నిర్వహించ డం జరుగుతుంది తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ మహిళ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్. బి రాజశేఖర్ మాట్లాడుతూ మా చదువుకొని ఖాళీగా ఉన్నటువంటి వారికి అలాగే ఫైనల్ ఇయర్ చదువుతున్నటువంటి వారికి ఇలాంటి జాబ్ మేళా జరగడం వల్ల ఉద్యోగ అవకాశాలు పొంది ఆర్థికంగా,సాంఘికంగా వారి కుటుంబానికి అండగా ఉంటూ వారు ఎదుగుదలకి చాలా మంచిగా దోహదపడతారని తెలియజేశారు. ఈ కార్యక్రమం సాయంత్రం ఐదుగంటల వరకు జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాకి 11 బహుళ జాతీయ కంపెనీలు మెగాజాబ్ మేళాకుహాజరు అవ్వగా 242 మంది హాజరవుగా, 154 మంది వివిధ కంపెనీలకు ఉద్యోగఅర్హత పొందడం జరిగినది అలాగే 21 మంది ఇంటర్వ్యూకుషార్ట్ లిస్ట్అవడం జరిగినది. ఈ కార్యక్రమంలో డా. బి రాజశేఖర్, ప్రిన్సిపాల్, ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల, శ్రీకాళహస్తి, ఆర్. లోకనాథం, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి, తిరుపతిజిల్లా, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయ కులు, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల సిబ్బంది, ఏపీఎస్ ఎస్‌డిసి తిరుపతి జిల్లా సిబ్బంది తదితరులు పాల్గొనడం .

## కుమార స్వామి వారి దేవస్థానం

# ఆడికృత్తిక మహోత్సవములు

### 2025 వాల్ పోస్టర్స్ నుఆవిష్కరించిన ఎమ్మెల్యే



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 11:**
శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి దేవస్థానమునకు అనుబంధ ఆలయమైన శ్రీవిజ్ఞానగిరి పై వెలసి యున్న కుమారస్వామి వారి దేవస్థానం ఆడికృత్తిక మహోత్సవములు -20 25 వాల్ పోస్టర్స్ ను శ్రీకాళహస్తి శ్రీకాళ హస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆవిష్కరించడ మైనది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో ఎన్.ఆర్ కృష్ణా రెడ్డి, ఏఈఓ మోహన్ అనుబంధ ఆలయాల ఇంచార్జిలక్ష్మయ్య, ఆలయ సిబ్బంది, వేదపండితులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

### హమాలీల సమస్యలకు సత్వర పరిష్కారం చైర్మన్ శ్రీనివాసులు.



**వీ.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 11:**
వీ.కోటమండలంలోని హమాలీ వర్కర్స్ యూనియన్ పరిధిలోని సభ్యుల సమస్యల పరిష్కా రానికి తనవంతు కృషి చేస్తానని జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. మండల కేంద్రమైన వి కోటలో శుక్రవారం హమాలీవర్కర్స్ లోడింగ్ అండ్అన్ లోడింగ్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక కన్యాకా పరమేశ్వరి వీధిలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ వారిని ఇటీవల హమాలి యూనియన్ నేతలు కలసి వీకోటలో హమాలీలకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని వినతిపత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సూచన మేరకు హమాలీలకు ఓగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయకాంత్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఏ ఎన్.ఎం.లు, ఆశా సిబ్బంది వైద్య శిబిరం లో ఉచిత వైద్య సేవలను అందించారు. ఈ కార్యక్రమానికి జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడచిన దశాబ్దాల కాలంగా మండలంలో లోడింగ్ అన్లోడింగ్ సేవలందిస్తున్న హమాలీలకు సరైన వైద్య సేవలు ఎంతోఅవసరమన్నారు. వారి న్యాయమైన కోర్కెలు పరిష్క రించేందుకు తాము ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా హామలీలకు, బీపీ, రక్తపరీక్ష లు, చర్మవ్యాధులకు, మోకాళ్ళ నొప్పులు, జ్వరానికి సంబంధించి పరీక్ష నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మాత్రలు, ఆయింట్మెంట్లు ఇతర మందులను ఇచ్చారు. దాదాపు 100 మంది హమాలీలు, వారి కుటుంభ సభ్యులు, మండల ప్రజలకు ఉచిత వైద్య చికిత్సను అందించారు. ఉచితవైద్య శిబిరం ప్రారంభానికి లేబర్ లాస్ కన్సల్టేన్సీ సర్వీస్ కార్యదర్శి,హామలీల జిల్లా నాయకులు పి. చైతన్య ముఖ్య అతిధిలుగా పాల్గొన్నారు. హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షులు తంగ రాజ్, స్థానిక యూనియన్ కార్యదర్శి అరుణ్, నాయకులు పాల్గొన్నారు. హమాలీలకు ప్రత్యే ముగా వైద్య శిబిరం నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చిన జిల్లా కలెక్టర్‌కి చైతన్య,తంగ రాజ్, అరుణ్‌లు కృతజ్ఞతలు తెలిపారు. వైద్య శిబిరంలో హామాలీలకు వైద్య సేవలు అందించిన ఓగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్‌లకు, సిబ్బందికి హమాలీల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికసర్పంచ్ తనయుడు పియన్ నాగరాజు,వార్డు సభ్యులు కుమార్ రాజు శశికళ, సంపత్, భాస్కర్‌తో పాటు పెద్ద ఎత్తున హమాలీలు పాల్గొన్నారు.

## ఉత్తమ మార్కుల సాధించిన విద్యార్థులకు

# దాతచేత నగదు ప్రోత్సాహకం.



**వి.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 11:**
వీ.కోట, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంచదువుతున్న మమత ఎం ఈ సి(460/470), తస్మియ భాను సీఈసీ(486/500) మొదటి సంవత్సరంలో సాధించిన ఉత్తమ మార్కులకుగాను అమ్మయాక్స్ క్ట్స్ అధినేత దశరథరెడ్డి విద్యార్థులను ఒక్కొక్కరికి రూ.5116/- ప్రోత్సాహ బహుమతిని అందించారు. కళాశాల ప్రిన్సిపాల్ కే బాలకృష్ణరెడ్డి, విద్యార్థులను అభినందించి దాతకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి :ఎస్టీయూ

**బుచ్చినాయుడు కండ్రిగ, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 11:**
ఇటీవల ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల్లో భాగంగా మండలానికి విచ్చేసిన ఉపాధ్యాయులకు సంబంధించి వేతనాల సమస్యలు పరిష్కరించాలని ఎస్టీయూ బుచ్చినాయుడు కండ్రిగ మండల శాఖ అధ్యక్షులు రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి సమితి వెంకటేష్ ఆధ్వర్యంలో మండల విద్యా శాఖ అధికారులు రవీంద్రనాథ్, ముని సుబ్రమణ్యంలకు ప్రాతినిధ్యం చేశారు.ఈ సందర్భంగా వారు తెలుపుతూ మండలంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమ వంతు బాధ్యతగా కృషి చేస్తున్నామని ఉపాధ్యాయులకు సంబంధించి ఎస్.ఆర్.లు నమోదు పూర్తి చేయాలని, ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలని, రాబోయే ఉపాధ్యాయ దినోత్సవాన్ని మండల కేంద్రంలో నిర్వహించాలని తదితర అంశాలపై ప్రాతినిధ్యం చేయగా సానుకూలంగా స్పందించారన్నారు. త్వరలో అన్నింటికీ పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ సమావేశంలో ఎస్టీయూ నాయకులు యువశ్రీ మురళి, లక్ష్మయ్య, చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

# నా ప్రాణం ఉన్నంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతా...

### కటిక పల్లి సర్పంచ్ మార్కొండయ్య




**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 11:**
నా ప్రాణం ఉన్నంతవరకు వైఎస్ఆర్సిపి పార్టీలోనే కొనసాగుతా అని.. కొంతమంది నాపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని... వీరుఎన్ని అసత్యఆరోపణలు చేసిన నాలో తుదిశ్వాస ఉన్నంతవరకు వైఎస్ ఆర్సిపి పార్టీలోనే కొనసాగుతాయని కటి కపల్లి సర్పంచ్ మార్కొండయ్య అన్నారు. శుక్రవారం ఎస్ఆర్ పురం మండలం గంగా ధర్ నెల్లూరు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ లో కటింగ్ పల్లి సర్పంచ్ మార్కొండయ్య విలే కరుల సమావేశంలోమాట్లాడుతూ.. గురు వారం గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్, చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు కటికపల్లి పంచాయతీలో సుపరిపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నా ఇంటి వద్దకు వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ థామస్, చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావును స్థానిక సర్పంచ్‌గా నేను మర్యాదపూర్వ కంగా కలిసి, సాలువుతో సన్మానించడం కానీ కొంతమంది వ్యక్తులు తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తనకు రాజకీయ బిక్ష పెట్టిన మాజీ మంత్రి డిప్యూటీ సీఎం నారాయణస్వామి, గంగా ధర నెల్లూరు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కృపా లక్ష్మి, చిత్తూరు నియోజకవర్గ వైఎస్ ఆర్సి పి ఇన్చార్జి విజయానంద రెడ్డి, రుణపడి ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా క్రియాశీలక కార్యదర్శి కుప్పయ్య, నియోజకవర్గం నాయకుడు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో తెలుగు తమ్ముళ్లు



**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 11:**
కుప్పం మున్సిపాలిటీలో 22 వార్డులో మున్సిపల్ ట్రెజరర్ బాబు 164 కో ఇన్ఛార్జ్ మహేష్ ,తెలుగు తమ్ముళ్లు ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గడపగడపకు వెళుతూ ప్రజల సమస్యలను విచారిస్తూ, సంవత్సర కాలంగా తెలుగుదేశం ప్రభుత్వం అందిస్తున్న పరిపాలనపై ప్రజల అభిప్రాయాలను సేకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో టిడిపి అధికారం చేపట్టి సంవత్సరకాలం పూర్తయిన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే ఇంటింటి సర్వే నిర్వహించి, ప్రజల అభిప్రాయాలను సేకరిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాలనలో ప్రజలను భాగస్వాములు చేయాలన్న ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి ఇంటింటి సర్వేకి పిలుపునిచ్చినట్టు తెలిపారు.

# వెంకటరామిరెడ్డి మృతి దేహానికి

### నివాళులు అర్పించిన టిడిపి నాయకులు



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 11:**
వెదురుకుప్పం మండలం పాతగుంట గ్రామంలో ఆర్మాడు వెంకట రామిరెడ్డి ఆకస్మిక మృతి చెందారు. వెంకటరామిరెడ్డి మృతి దేహానికి శుక్రవారం రోజు టిడిపి నాయకులు నివాళి అర్పించిన టిడిపి మండల అధ్యక్షులు లోకనాథ్ రెడ్డి, టిడిపి జిల్లా మాజీ కార్యదర్శి మాజీ ఎంపీటీసీ మోహన్ మురళి, మాజీ ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, నియోజకవర్గ మహిళా కార్యదర్శి చిట్టెమ్మ, బూత్ కన్వీనర్ షణ్ముఖ రెడ్డి అమర్నాథ్ రెడ్డి తదితరులు నివాళులర్పించారు.

# ప్రజాసమస్యల పరిష్కారమే సుపరిపాలన తొలి అడుగు

### ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 11:**
అన్నమయ్యజిల్లా పీలేరు ఇంటింటికి వెళ్లి ప్రజలతో మమేకమై సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కార మార్గం చూపించడమే "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. పీలేరు పట్టణంలో "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమానికి శ్రీకారం చుట్టడంతో పట్టణంలోని ముస్లింలు పెద్ద ఎత్తున చేరుకొని ఆయనకు ఘనస్వాగతం పలికారు. జండా మాను సమీపంలో ముస్లిం మైనార్టీలు మత పెద్దలు దర్గా ఆవరణలో ప్రజలంతా సంక్షేమంగా సంతోషంగా ఉండాలని దేవుడి దగ్గర దువా చేశారు.అనంతరం జెండా మాను వీధి, కటువకాలవ వీధుల్లో ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు రాబోయే నాలుగేళ్లలో చేపట్టే పథకాలతో ప్రజలకు వివరిస్తూ, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో సంచలనమైన సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు అనుబంధ సంఘాలు మహిళలు కార్యకర్తలు నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

# అన్నదాత-సుఖీభవ' జాబితాలు సిద్ధం




**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 11:**
అన్నదాత-సుఖీభవ పథకానికి అర్హులైన రైతుల జాబితాలు సిద్ధమయ్యాయని మండల వ్యవ సాయ అధికారి మోహన్‌కుమార్ తెలిపారు. రైతు సేవాకేంద్రాల్లో అందుబాటులో ఉంచామన్నారు. ఆధార్ నంబరు ద్వారా 'నో యువర్ స్టేటస్'లో నకలు తీసుకోవచ్చు అన్నారు. అలాగే 'మన మిత్ర వాట్సాప్' ద్వారా లబ్ధిదారులు వివరాలను తెలుసుకునే వెసులు బాటు కల్పించారన్నారు. జాబితాలో పేరు లేని అర్హులైనరైతులు రైతుసేవా కేంద్రంలో ఆధార్, భూమి వివరాలతో తగిన ధ్రువప త్రాలు సమర్పించి, గ్రీవెన్స్ మాడ్యూల్లో నమోదు చేసుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి మోహన్ కుమార్ తెలిపారు.

# వీధి కుక్కల నుంచి పిల్లలను విద్యార్థులను రక్షించండి

**చిత్తూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 11:**
చిత్తూరు పట్టణము ఎస్టేటు, పాఠశాల పరిసర ప్రాంతాలలో తిరుగుతున్నటువంటి వీధి కుక్కలు, పిచ్చుకుక్కలు విద్యార్థుల పాఠశాల రాకపోకలకు అంతరాయము, తీవ్ర ఇబ్బందులు ఆందోళనకు గురి చేస్తున్నాయి. కావున అధికారులు మునిసిపాలిటీ అధికారులు దయవుంచి ఈ వీధి కుక్కల నుంచి విద్యార్థులను ప్రజలను రచించవలసిందిగా ప్రజలు విన్నపించడం జరిగింది.

# కేంద్రంహెూమ్ శాఖసహాయ మంత్రి బండి సంజయ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 11:**
కేంద్రం హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని తిరుపతిలో కలసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి దుశ్యాలువతో పుష్పగుచ్ఛాలతో సన్మానించి అభినందనలు తెలియజేయడ మైనది.ఈ కార్యక్రమం లో వెదురుకుప్పం మండలం అధ్యక్షులు అశోక్ రెడ్డి, కోశాధికారి సవిరెడ్డి మురళి పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు తోనే సుపరిపాలన సాధ్యం...

### ఎమ్మెల్యే సోదరుడు రాజా



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 11:**
రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సుపరిపాలన సాధ్యమని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ సోదరుడు రాజా అన్నారు. శుక్రవారం కార్వేటినగరం మండలం ఎర్రమరాజుపల్లి గాజంకి కెపీఅగ్రహారం కృష్ణాపురం గ్రామాల్లో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ప్రతిఇంటికి వెళ్లి తెలుగు దేశం ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందుతు న్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పెన్షన్లో తల్లికి వందనం సూపర్ సిక్స్ పథ కాలు వస్తున్నాయాలేవా అని గ్రామస్తులు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇంకా గ్రామాలకు ఏవైనా అవసరం ఉంటే తెలి యజేయాలని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు చెంగల్రాయ యాదవ్, మాజీ ఎంపీపీ జనార్దన్ రాజు, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీకి కాదు.. జనాల్లోకి రావడం లేదు

-మొదటిపేజీ తరువాయి

అందరం కలిసి టీమ్ వర్క్‌గా చేస్తున్నామని వివరించారు. అయితే రూ. 2 లక్షలు దాటిన వారికి రుణ మాఫీ చేయకూడదన్నది ప్రభుత్వ విధాన నిర్ణయమని ఆయన గుర్తు చేశారు. రేషన్ కార్డు ఆధారంగానే కుటుంబంలో రుణ మాఫీ జరుగుతుందని చెప్పారు. సన్నం బియ్యం పథకం విజయవంతమైందని సంతోషం వ్యక్తం చేశారు. గతంలోగా రేషన్ బియ్యం పక్క దారి పట్టడం లేదని తెలిపారు. మహిళలకు మహాలక్ష్మీ పేరిట చేపట్టిన ఉచిత బస్సు పథకానికి మంచి స్పందన వస్తుందని హర్షం వ్యక్తం చేశారు. మరో మూడు వేల బస్సులు కొనేందుకు తమ ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని వివరించారు. ఇక ఫోర్త్ సిటీ పనులు జరుగుతున్నాయన్నారు. మూసి సుందరీకరణ తమ ప్రభుత్వం హయంలో పూర్తి అవుతుందని స్పష్టం చేశారు. గాంధీ ఘాట్ వరకు సుందరీకరణ జరిగి తీరుతుందని ఆయన కుండ బద్దలు కొట్టారు. అందుకు సంబంధించి అన్ని పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు కూడా వస్తుందన్నారు.

తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చేది లేదని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జోస్యం చెప్పారు. పాశమైలారంలోని పారిశ్రామిక వాడలో చోటు చేసుకున్న సిగాచి సంస్థలో ప్రమాదంపై ఇప్పటికే ప్రభుత్వం విచారణకు ఆదేశించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇటీవల జరిగిన రాష్ట్ర పొలిటికల్ ఎఫైర్స్



కమిటీ సమావేశంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వ పని తీరు పట్ల ఏఐసీసీ చీఫ్ మల్లిఖార్జున్ ఖర్గే, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ సంతృప్తి వ్యక్తం చేశారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వివరించారు.

**అలాంటి రామచందర్ రావుకు అధ్యక్ష పదవా?.. బీజేపీపై భట్టి సీరియస్**

ఢిల్లీ: తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు నియామకాన్ని పునరాలోచన చేయాలని సంచలన వ్యాఖ్యలు చేశారు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క. దళితులు, గిరిజనులను వేధించిన వారికి బీజేపీ ఉన్నత పదవులు ఇస్తుందనే దానికి తెలంగాణ అధ్యక్షుడిగా రామచందర్ రావు నియామకమే ఉదాహరణ అంటూ భట్టి విమర్శలు చేశారు. తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ..'హెచ్‌సీయూలో రోహిత్ వేముల ఆత్మహత్యకు రామచందర్ రావు కారణం. ఆయనకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవితో రివార్డు ఇచ్చారు. బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు నియామకాన్ని పునరాలోచన చేయాలి. రోహిత్ వేముల ఆత్మహత్యకి కారణమైన సుశీల్ కుమార్‌కి ఢిల్లీ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగం ఇచ్చారు. ఇది వ్యవస్థాగత హత్య. ఏబీవీపీ నాయకులతో కలిసొచ్చి రామచందర్ రావు ధర్నా చేశారు. ఢిల్లీ నుంచి రామచందర్ రావు పెద్ద ఎత్తున ఒత్తిడి చేసి రోహిత్ వేములను డిస్మిస్ చేయించారు. దేశ ద్రోహం కేసులు పెట్టించారు. ఈ వేధింపులకు వ్యతిరేకంగా రోహిత్ వేముల చట్టం తీసుకురావాలని రాహుల్ గాంధీ ఆదేశించారు. రోహిత్ వేముల కేసును రీ ఓపెన్ చేస్తున్నాం. కోర్టు అనుమతి కోసం అభ్యర్థన పెట్టాం. దోషులకు తగిన శిక్షలు పడాలి. ప్రతీ ఒక్కరూ ఆత్మగౌరవంతో బతికే పరిస్థితి ఉండాలి. వివక్ష ఉండకూడదు' అంటూ వ్యాఖ్యలు చేశారు. మరోవైపు.. ఎస్సీ సెల్ చైర్మన్ రాజేంద్ర పాల్ గౌతమ్ మాట్లాడుతూ..'రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన వారికి బీజేపీ రివార్డులు ఇస్తోంది. రామచందర్ రావుకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి ఇచ్చింది. బీజేపీ హయాంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను పక్షపాతంతో ఫెయిల్ చేస్తున్నారు అని సంచలన ఆరోపణలు చేశారు.

# 'అయ్యో రేవంత్.. 400 ఏళ్ల కింద కట్టిన ప్రాజెక్ట్‌లు నీవేనా?'

-మొదటిపేజీ తరువాయి

అని ప్రశ్నించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు బీఆర్‌కే భవన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ..'ప్రజా భవన్‌లో కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాదు.. కవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్లు చేసిన ద్రోహాన్ని కప్పిపుచ్చుకోవడానికి కవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. సీఎం రేవంత్‌కు అవగాహన లేదని బాధతో చెప్తున్నా. 299 టీఎంసీల పేరుతో శాశ్వత ఒప్పందం అని సీఎం రేవంత్ రెడ్డి అబద్ధపు ప్రచారం చేస్తున్నారు. జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డికి చేతకాక కిరణ్ కుమార్ రెడ్డి ఆనాడే 299 టీఎంసీలు ఉమ్మడి రాష్ట్రంలో ఒప్పందం చేశారు.

**చంద్రబాబుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారా..**

శాశ్వత ఒప్పందం కేసీఆర్ చేసి ఉంటే సెక్షన్-3పై ఎందుకు పోరాటం చేస్తారు?. సెక్షన్-3 విషయంలో ఉమా భారతి, గడ్కరీని కలిశారు. కేంద్రంపై పోరాటం చేసి సెక్షన్-3ని కేసీఆర్ సాధించారు. బోర్డు తాత్కాలిక నీటి వినియోగం కోసం మాత్రమే వినియోగిస్తారు. కృష్ణా నదిలో తెలంగాణ వాటాను సాధించాలని కోరుతున్నాను. రేవంత్ రెడ్డి అజ్ఞానంతో మాట్లాడారు.. చాలా బాధతో చెప్తున్నాను. కృష్ణా నదిని దోచుకో అని రేవంత్ రెడ్డి.. చంద్రబాబుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి అజ్ఞానాన్ని నేను బయటపెట్టిన తర్వాత సీఎం మాట మార్చారు.

నిజాం కట్టినవీ నీవేనా..

సీఎం రేవంత్‌కి ఎలాగూ తెలియదు.. ఉత్తమ్ కుమార్ రెడ్డికి కూడా తెలియదు అంటే బాధేస్తోంది. చంద్రబాబు చెప్పినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందా?. 573 టీఎంసీలు చాలని



ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పడం అజ్ఞానం. 400 ఏళ్ల కింద కాకతీయ, నిజాం కాలంలో కట్టిన ప్రాజెక్టులను రేవంత్ రెడ్డి ఖాతాలో వేసుకున్నారు. దేశానికి స్వాతంత్ర్యం రాక ముందు కట్టిన ప్రాజెక్టులను రేవంత్ రెడ్డి ఖాతాలో వేసుకున్నారు. కాంగ్రెస్ ఆరు లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తే.. బీఆర్ఎస్ పాలనలో 48 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చాం.

తుమ్మడిహట్టి నుంచి బ్యారేజీ మార్పుపై సీఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని తప్పుపడుతున్నారు. కేంద్రం అనుమతి ఇచ్చింది.. దీనిపై కేంద్రాన్ని ప్రశ్నించు. ఎనిమిదేళ్లలో 160 టీఎంసీలకు కేంద్రం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అనుమతి తేలేదు?. దీనిపై అసెంబ్లీలో చర్చకు మేము సిద్ధం. మా మైక్ కట్ చేయకుండా, అసెంబ్లీ నుంచి పారిపోవద్దు. 20 నెలల పాలనలో ఇప్పుడు ఒక్క చెరువు, చెక్ డ్యామ్ కట్టించారా?. మీరు ఏమీ చేయకుండానే నీళ్లు ఎలా వచ్చాయి.. పంటలు ఎలా పండాయి. కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లను వాడటం లేదు.. ఆరు శాతం నీళ్లను తక్కువగా వాడారు' అని చెప్పుకొచ్చారు.

**రేవంత్ రెడ్డిది అతి తెలివి..!**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అతి తెలివి ప్రదర్శిస్తూ.. ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నాడని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. సాగునీటి పంపిణీ విషయంలో రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలు మాట్లాడారని ధ్వజమెత్తారు. పీసీ ఘోష్ కమిషన్‌ను కలిసిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.

ఉమ్మడి ఏపీలో 54 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చినా అని రేవంత్ రెడ్డి అన్నాడు. రేవంత్ రెడ్డి పుట్టక ముందు ముత్తాత పుట్టక ముందు ఉన్న ఆయకట్టును కూడా కాంగ్రెస్‌లో కలుపుకున్నడు. 400 ఏండ్ల కింద కాకతీయ రెడ్డి రాజులు కట్టించిన చెరువులు కూడా కాంగ్రెస్ చేసిందా..? నిజాంలు కట్టిన ప్రాజెక్టులు కూడా అందులో కలుపుకున్నడు. ఎన్నో ప్రాజెక్టులు గోదావరి, కృష్ణా 1956 ముందు తెలంగాణ ప్రాంతంలో ఉన్నాయి. 16 లక్షల ఎకరాలకు ఏపీ ఏర్పాటుకు ముందే నీటి పారుదల సౌకర్యం ఉంది. ఇది కూడా కలుపుకొని 54 లక్షల ఎకరాలకు ఇచ్చినా అని రేవంత్ రెడ్డి అంటున్నాడని హరీశ్‌రావు మండిపడ్డారు. 1956లో రాష్ట్ర బడ్జెట్ 19 కోట్లు, ఆనాటి వంద రూపాయలు ఈనాటి 10,434 రూపాయలకు సమానం. ఆనాటి రూపాయి నేడు 104 రూపాయలకు సమాధానం. బీఆర్ఎస్ హయాంలో 17 లక్షల ఎకరాలకు కొత్త ఆయకట్టు, 31 లక్షల ఎకరాలకు స్థిరీకరణ చేసాం. మొత్తం 48లక్షల ఎకరాలకు సాధించినం. ప్రజల్ని తప్పుదోవ పట్టించే అతి తెలివి ఉపయోగించి, పదేండ్లు కాంగ్రెస్ పాలించింది, ఇచ్చిన ఆయకట్టు కేవలం కొత్త, స్థిరీకరణ కలిపి ఆరు లక్షల ఎకరాలు మాత్రమే. మేము ఇచ్చింది 48 లక్షలు, పదేండ్ల కాంగ్రెస్ ఇచ్చింది ఆరు లక్షల ఎకరాలు మాత్రమే అని హరీశ్‌రావు తెలిపారు.

# సర్పంచ్ ఎన్నికలకు కసరత్తు షురూ

-మొదటిపేజీ తరువాయి

పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గ్రామ పంచాయతీల్లో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు, అలాగే మండల పరిషత్‌లలో ఎంపీటీసీ స్థానాలకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయి. ఈ నిర్ణయంతో గ్రామీణ స్థానిక సంస్థల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం లభించనుందని ప్రభుత్వం పేర్కొంది. గతంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఉండగా.. ఈ పెంపు బీసీల ఆశయాలకు అనుగుణంగా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇక రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన కసరత్తు వేగవంతమైంది. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ రాష్ట్ర మంత్రివర్గం ఆర్డినెన్స్ జారీకి నిర్ణయించడంతో ఎన్నికల ప్రక్రియకు మార్గం సుగమమైంది. ఈ ఆర్డినెన్స్ ఆధారంగా పంచాయతీరాజ్ శాఖ త్వరలో రిజర్వేషన్లపై ఉత్తర్వులు జారీ చేయనుంది. ఆ తర్వాత గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లకు సంబంధించిన రిజర్వేషన్లు ఖరారు కానున్నాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం (సీఈసీ) ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. సిబ్బందికి శిక్షణ ఇవ్వడంతో పాటు, పోలింగ్ కేంద్రాలను కూడా ఎంపిక చేసింది.ప్రతి మండలంలో అయిదేసి ఎంపీటీసీ స్థానాలు ఉండేలా పునర్విభజన ప్రక్రియ గురువారంతో ముగిసింది. ప్రస్తుతం ఉన్న గణాంకాల ప్రకారం.. రాష్ట్రంలో 12,777 గ్రామ పంచాయతీలు, 5,982 మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు (ఎంపీటీసీ స్థానాలు), 585 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ప్రభుత్వం ప్రస్తుతానికి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను ముందుగా నిర్వహించి.. ఆ తర్వాత గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఈ వ్యూహాత్మక నిర్ణయం ఎన్నికల ప్రక్రియను సులభతరం చేస్తుందని భావిస్తున్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపుతో పాటు, ఈ ఎన్నికలు స్థానిక స్థాయిలో రాజకీయ ప్రాతినిధ్యాన్ని మరింత సమతుల్యం చేయనున్నాయి.పంచాయతీ ఎన్నికల అంశంపై హైకోర్టు నెలాఖరులోపు రిజర్వేషన్స్ ఖరారు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. వీటన్నింటినీ చర్చించిన మంత్రివర్గం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకుంది. సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే బీసీ డెడికేటేడ్ కమిషన్ నియమించింది. రాష్ట్ర ప్రణాళిక విభాగం అధ్వర్యంలో కుల గణన చేపట్టింది. వీటి ఆధారంగానే అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదం చేసుకుంది. అందుబాటులో ఉన్న ఎంపిరికల్ డేటా ఆధారంగా, జనాభా ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు తదుపరి చర్యలు చేపట్టాలని తీర్మానించింది. బీసీల రిజర్వేషన్లను ఖరారు చేసేందుకు గ్రామ పంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీలకు మండలం యూనిట్‌గా, ఎంపీపీ, జడ్పీటీసీలకు జిల్లా యూనిట్‌గా, జడ్పీ ఛైర్మన్లకు రాష్ట్రం యూనిట్‌గా పరిగణిస్తారు.బీసీ రిజర్వేషన్ల పెంపునకు అనుగుణంగా రాష్ట్రంలో అమల్లో ఉన్న పంచాయతీరాజ్ చట్టం-2018 సవరణకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. త్వరలోనే ఈ చట్టంలో చేయాల్సిన సవరణలకు అవసరమైన చర్యలు చేపడుతుంది ప్రభుత్వం.

# నీలమణిపై మక్కువ.. హైదరాబాదీ నవాబ్‌కు టోకరా!

**హైదరాబాదీ నవాబ్‌ను మోసం చేసిన కాశ్మీరీలు**

**రూ.3 కోట్లు తీసుకుని నకిలీది అంటగట్టిన వైనం**

**ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన జమ్మూ పోలీసులు**

**రూ.65 లక్షలు రికవరీ.. ఆస్తుల స్వాధీనానికి సన్నాహాలు**

కాశ్మీర్‌లోని కుస్తావ్ జిల్లాలోని పాడ్డర్ ప్రాంతంలోని ఎత్తైన పర్వతాల్లో దొరికే నీలమణికి ప్రపంచంలోనే మంచి డిమాండ్ ఉంది. దీనిని ఆసరాగా చేసుకున్న ఇద్దరు కాశ్మీరీలు హైదరాబాద్‌కు చెందిన నవాబ్ మీర్ ఫిరాసత్ అలీ ఖాన్‌కు రూ.3 కోట్ల మేర టోకరా వేశారు. గత ఏడాది జరిగిన ఈ మోసంపై ఆయన జమ్మూలోని బహుఫోర్ట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీన్ని దర్యాప్తు చేసిన పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, వారి నుంచి రూ.65 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. ఈ మొత్తాన్ని కోర్టు ద్వారా బుధవారం నవాబ్ మీర్ ఫిరాసత్‌కు అందించారు. అలీ ఖాన్‌కు విలువైన మణులు, రత్నాలు సేకరణ హాబీగా ఉంది. దీనికోసం ఆయన దేశ విదేశాలకు చెందిన వ్యాపారులను సంప్రదిస్తుంటారు. ఈ విషయం తెలిసిన జమ్మూలోని రాజౌరికి చెందిన మహ్మద్ రాయజ్, పూంచ్ వాసి మహ్మద్



తాజ్ ఖాన్ పథకం ప్రకారం ఫిరాసత్‌ను సంప్రదించారు. పలుమార్లు హైదరాబాద్ వచ్చిన వెళ్లిన వారు తమ వద్ద విలువైన నీలమణి, అలాంటి మణులతో చేసిన ఆభరణా లు ఉన్నాయంటూ నమ్మబలికారు. తొలుత ఓ మణి ఖరీదు చేయడానికి ఆసక్తి చూపిన ఫిరాసత్ రూ.3 కోట్లు చెల్లించారు. అతడిని గత ఏడాది నవంబర్‌లో రాజౌరీకి పిలిపించిన వారు నకిలీ మణి అప్పగించారు. మరికొన్ని ఆభరణాల విక్రయం కోసం రూ.25 కోట్లకు బేరసారాలు చేశారు. ఆ ద్రవ్యం అందించిన నీలమణిని పరీక్షించిన ఫిరాసత్ నకిలీదని గుర్తించారు. దీనిపై జమ్మూలోని బహు ఫోర్ట్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న అధికారులు నిందితుల కోసం వేట ప్రారంభించారు. సుదీర్ఘకాలం అజ్ఞాతంలో ఉన్న ఈ ద్వయం గత వారం చిక్కింది. వీరి నుంచి రూ.65 లక్షల నగదు స్వాధీనం చేసుకుని కోర్టుకు అప్పగించారు. న్యాయస్థానం అనుమతితో ఆ మొత్తాన్ని బాధితుడికి చేర్చారు. నిందితుల నుంచి పోలీసులు మరికొన్ని నకిలీ నీలమణులు పొదిగిన ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఫిరాసత్ నుంచి కాజేసిన మొత్తం వెచ్చించి వారు నిందితులు జమ్మూ, కాశ్మీర్‌లో ఆస్తులు ఖరీదు చేసినట్లు పోలీసులు గుర్తించారు. భారతీయ నాగరిక్ సురక్ష సంహితలోని (బీఎన్ఎస్ఎస్) 107 సెక్షన్ ప్రకారం ఇలాంటి ఆస్తులను జప్తు చేసే అధికారం పోలీసులకు ఉంది. దీంతో ఆ కోణంలో చర్యలు తీసుకుంటున్నారు.

## మనదేశానికి బలమైన ఆర్థిక వనరు జనాభానే..



-మొదటిపేజీ తరువాయి

గతంలో ఇద్దరు పిల్లల కంటే.. ఎక్కువ మంది ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి వీలు లేదనే చట్టం తెచ్చానని గుర్తుచేశారు. ఈరోజు తానే జనాభా పెరుగుదలను సమర్థిస్తున్నానని వ్యాఖ్యానించారు. ఒకప్పుడు జనాభా ఎక్కువ ఉన్న దేశాలను చులకనగా చూసేవారని చెప్పుకొచ్చారు సీఎం చంద్రబాబు. ఇప్పుడు ఏ దేశంలో జనం ఉంటే వారికే ఎక్కువ గౌరవం దక్కుతోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ప్రపంచంలో ఎక్కువ జనాభా ఉన్న దేశం భారతదేశమని.. మన దేశంలో సుమారు 143 కోట్లమంది ఉండగా.. చైనా జనాభా 130 కోట్లని తెలిపారు. ప్రపంచంలో పాపులేషన్ పడిపోతోందని పేర్కొన్నారు. అమెరికాలో ఫెర్టిలిటీ(సంతానోత్పత్తి) రేటు 1.62 మాత్రమేనని.. 2.1 ఫెర్టిలిటీ రేటు ఉంటే రీప్లేస్‌మెంట్ ఉంటుందన్నారు. లేనిపక్షంలో రోజురోజుకూ జనాభా తగ్గిపోతుందని తెలిపారు. మన దేశంలో బిహార్ 3.0, మేఘాలయ 2.9, వంటి రాష్ట్రాల్లో ఎక్కువ ఫెర్టిలిటీ రేటు ఉందని తెలిపారు. అలాగే ఏపీలో అది 1.7కి చేరుకుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

**లోక్‌సభ సీట్లు పెరుగుతాయి..**

'రాబోయే రోజుల్లో లోక్‌సభ సీట్లు పెరుగుతాయి. దక్షిణాదిలో జనాభా పెరగకపోవడంతో లోక్‌సభ సీట్లు తగ్గుతాయని అంటున్నారు. జనాభా నియంత్రణ చేయాలంటే అమ్మాయిలు చదువుకోవాలి. ఆర్థిక స్థితిగతులు పెంచే ప్రయత్నం మా ప్రభుత్వం చేస్తోంది. మనిషిని రీప్లేస్ చేసేది భవిష్యత్తులో కూడా ఏదీ రాదు. ఉమ్మడి రాష్ట్రంలో సీఎం అయ్యాక తనకు చాలా సమస్యలు ఉన్నాయి. జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి నాది. మూడు నెలలకు ఒకసారి జీతాలు ఇచ్చేవాళ్లం. అప్పట్లో పీపీపీ మోడల్‌లో ఎన్నో ఏర్పాటు చేశాం. 17శాతం హైదరాబాద్ ఆదాయానికి ఎయిర్‌పోర్టు కారణం. అప్పట్లో వరుసగా నాకు అవకాశం ఇచ్చారు. అందుకే హైదరాబాద్ అభివృద్ధి చేయగలిగాం. ఏపీలో రెండోసారి జగన్ అధికారంలోకి వచ్చి.. ఉంటే ఎలా ఉండేదో ఆలోచించండి. ఎక్కువ మంది పిల్లలు ఉన్న దేశాల్లో ప్రోత్సాహకాలు. ఫ్రాన్స్‌లో చైల్డ్ అలవెన్స్ కింద ప్రత్యేక ప్యాకేజీలు. హంగేరీలో పెద్ద కుటుంబాలకు కార్ల బహుమతులు. చైనాలో ఇద్దరు పిల్లలు ఉంటే రూ.12 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నారు. భారత జనాభాలో 50 శాతం మహిళలే.. వీరు ఇంటికే పరిమితమైతే ఆర్థికంగా పైకి రాలేం. ఆర్టీసీ కండక్టర్లుగా ఆడపిల్లలను ఎంపిక చేసింది నేనే. ఆర్టీసీ డ్రైవర్లుగా కూడా రావాలని కోరా. వచ్చేవి ఎలక్ట్రికల్ వెహికల్స్.. డ్రైవింగ్ చేయడం సులభం. ఒకప్పుడు జనాభా నియంత్రణ.. ఇప్పుడు జనాభా నిర్వహణ. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ కోసం పాలసీలు తీసుకువస్తాం' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## రాజాసింగ్ రాజీనామా ఆమోదం



**హైదరాబాద్ :** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను బీజేపీ హైకమాండ్ ఆమోదించింది. ఈ మేరకు సమాచారాన్ని ఆయనకు పంపించింది. దీంతో రాజాసింగ్ ను ఇక భరించడం కష్టమని బీజేపీ డిసైడయిందని అనుకోవచ్చు. ఎమ్మెల్యే పదవికి ఆయన రాజీనామా చేస్తారా లేదా అన్నదానిపై స్పష్టత లేదు. రాజీనామా చేయాలనుకుంటే స్పీకర్ కు లేఖ ఇవ్వాలని ఇప్పటికి బీజేపీ పెద్దలు స్పష్టం చేశారు. రాజాసింగ్ తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ వేయాలని భావించారు. అయితే తన అనుచరులను కొందరు బెదిరించారని, నామినేషన్ వేయకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. ఈ అసంతృప్తితో 2025 జూన్ 30న ఆయన బీజేపీ పార్టీ సభ్యత్వానికి మరియు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. రాజాసింగ్ పార్టీలో సీనియార్టీని పట్టించుకోలేదని, కార్యకర్తలకు తగిన గుర్తింపు లేదని గతంలో పలుమార్లు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ బీజేపీ నాయకత్వం, ముఖ్యంగా కిషన్ రెడ్డి , బండి సంజయ్‌లపై తీవ్ర విమర్శలు చేశారు.రాజాసింగ్ జూన్ 30, 2025న తన రాజీనామా లేఖను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి సమర్పించారు. ఈ లేఖను బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు పంపగా, జూలై 11, 2025న రాజాసింగ్ రాజీనామాను పార్టీ అధిష్ఠానం ఆమోదించింది రాజాసింగ్ 2014, 2018, 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గోషామహల్ నియోజకవర్గం నుంచి బీజేపీ తరపున పోటీ చేసి విజయం సాధించారు. వివాదాస్పద వ్యాఖ్యల కారణంగా 2022లో బీజేపీ నుంచి సస్పెన్షన్‌కు గురయ్యారు, కానీ 2023 అక్టోబర్‌లో ఎన్నికలకు ముందు సస్పెన్షన్ ఎత్తివేశారు. రాజాసింగ్ గతంలో కూడా 2017, 2018, 2021లో వివిధ కారణాలతో రాజీనామా ప్రకటనలు చేసినప్పటికీ అప్పట్లో ఆయనను పార్టీ నేతలు బుజ్జగించారు. కానీ ఆ సారి రాజీనామా ఆమోదించి ఇక ఆయనను భరించలేమన్న సంకేతాలు పంపారు. రాజాసింగ్ రాజీనామా తెలంగాణ బీజేపీలో తీవ్ర చర్చనీయాంశం అయింది. ఆయన క్రమశిక్షణారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని రాష్ట్ర నాయకత్వం ఆగ్రహంగా ఉంది. మరో వైపు ఆయన ఏ పార్టీలోనూ చేరే అవకాశాలు లేవు. ఆయనను చేర్చుకునేందుకు అన్ని పార్టీలు సంశయిస్తాయి. గతంలో శివసేన తెలంగాణ శాఖ చీఫ్ గా బాధ్యతలు తీసుకుంటారన్న ప్రచారం జరిగింది. కానీ ఇప్పుడు ఏ శివసేన బాధ్యతలు తీసుకుంటారో ఆయనకే క్లారిటీ ఉండదు. అందుకే ఆయన ఏం చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. సొంత పార్టీ పెట్టుకుంటారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు.

## ఒక్క కూటమి ఎమ్మెల్యే అయినా రైతుల్ని పరామర్శించాడా?

-మొదటిపేజీ తరువాయి



వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.

రైతుల కష్టాలను పట్టించుకోని కూటమి ప్రభుత్వం.. వాళ్లను పరామర్శించడానికి వెళ్తున్న వైఎస్ జగన్‌ను మాత్రం అడ్డుకునే ప్రయత్నాలు చేస్తోందని వైఎస్సార్‌సీపీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు పేర్ని నాని మండిపడ్డారు. శుక్రవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కూటమి సర్కార్ రైతులను పట్టించుకోవడం లేదు. మామిడి, పొగాకు, మిర్చి రైతులకు గిట్టుబాటు ధర లేదు. రైతులు నిలదీస్తున్నా ఈ ప్రభుత్వానికి కనిపించడం లేదా?. దళారులు, మిల్లర్లు రైతులను దోచుకుంటుంటే మంత్రి ఏం చేస్తున్నారు?. మిర్చి రైతుల కోసం కేంద్రంతో ఒక్కసారైన మాట్లాడారా?. ఒక్క ఎమ్మెల్యే అయినా రైతుల్ని పరామర్శించారా?. జగన్ వెళ్తుటే మాత్రం అడ్డుకుంటున్నారు.. .. వైస్ జగన్ పరామర్శకు వెళ్తే అడ్డంకులు సృష్టిస్తారా?. పొగాకు రైతులతో మాట్లాడడానికి వెళ్తే రాళ్లతో దాడి చేయిస్తారా?. బంగారుపాళ్యం మార్కెట్‌కు 100 మీటర్ల దూరంలో హెలీప్యాడ్‌కు పర్మిషన్ ఇచ్చారా?. ఎల్లో మీడియాలో వైఎస్ జగన్‌పై విషం చిమ్మడమే పనిగా పెట్టుకున్నారు. కొంతమందికి కూలీ ఇచ్చి జగన్‌ను తిట్టిస్తున్నారు.. మామిడి కొనుగోలు విషయంలో వ్యవసాయ శాఖ మంత్రి, అధికారులు తలో మాట చెబుతున్నారు. ఏది నిజం? అసలు మామిడి కొనుగోళ్లకు సంబంధించిన రూ. 260 కోట్లకు జీవో వచ్చిందా?. రైతులను చంద్రబాబు ప్రభుత్వం దగా చేసింది అని పేర్ని నాని కూటమి సర్కార్‌పై మండిపడ్డారు.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక



# ఇంటింటి సర్వేలో తెలుగు తమ్ముళ్లు



**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 11:** కుప్పం మున్సిపాలిటీలో 164,166,167, 168,బూత్ పరిధిలో క్లస్టర్ ఇంచార్జి, కౌన్సిలర్ సోముశేఖర్, ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గడపగడపకు వెళుతూ ప్రజల సమస్యలను విచారిస్తూ, సంవత్సర కాలంగా తెలుగుదేశం ప్రభుత్వం అందిస్తున్న పరిపాలనపై ప్రజల అభిప్రాయాలను సేకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో టిడిపి అధికారం చేపట్టి సంవత్సరకాలం పూర్తయిన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే ఇంటింటి సర్వే నిర్వహించి, ప్రజల అభిప్రాయాలను సేకరిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాలనలో ప్రజలను భాగస్వాములు చేయాలన్న ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి ఇంటింటి సర్వేకి పిలుపునిచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలోమాజీ మునిపాల్ చైర్మన్ డాక్టర్ సుదీర్,20వ వార్డు పార్టీ అధ్యక్షులు శ్రీధర్, కెవి.శ్రీనివాసులు,మాజీ వార్డ్ మెంబర్ నాను,నాయుడు టిడిపి నాయకులు, బూత్ ఇంచార్జ్ శ్రీకాంత్,లోకేష్ ,కో బూత్ రాజు పాల్గొన్నారు.

# ప్రజా సంఘాల నాయకులపై పెట్టిన అక్రమ కేసులను బేషరతుగా ఎత్తేయాలి.

**పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 11:** అన్నమయ్య జిల్లా మదనపల్లి ప్రాంతంలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల నాయకులు పిటీఎం శివ ప్రసాద్ మరియు బౌద్ధులపై పోలీసులు పెట్టిన అక్రమ కేసులను బేషరతుగా ఎత్తివేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అందులో భాగంగా శుక్రవారం పలమనేర్ పట్టణంలోని జాతీయ మానవ హక్కుల కార్యాలయం నందు డివిజన్ కార్యదర్శి మణి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. జాతీయ మానవ హక్కులు జిల్లా అధ్యక్షులు, డివి మునిరత్నం, మహిళా నాయకురాలు రత్నమ్మ, సరస్వతి,యువజన సంఘం జిల్లా నాయకులు సోమశేఖర్, బిల్డింగ్ కార్మిక నాయకులు సాంబశివ, రైతు సంఘం నాయకులు సుబ్బన్న, పాల ఉత్పత్తిదారుల సంఘం నాయకులు గురు రాజా, టైలర్ అసోసియేషన్ నాయకులు సూర శ్రీనివాసులు, హమాలీల నాయకులు ఆనంద్ , మైనార్టీ నాయకులు అమానుల్లా, సర్దార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ మదనపల్లి మండలం అంకిశెట్టిపల్లి వద్ద బౌద్ధ కొండపై ఇటీవల కాలంలో కొంతమంది దుర్మార్గులు బుద్ధ విగ్రహం తల నరికి, మొండెం ను ధ్వంసం చేసిన వారిని అరెస్టు చేయాలని అక్కడ ప్రజాసంఘాలు ముక్తకంఠంతో చెబుతున్నప్పటికీ పోలీసులు పొంతన లేని మాటలు చెబుతూ కాలహరణ చేయడం సబబు కాదన్నారు. పోలీసులు తీరును వ్యతిరేకిస్తూ అంబేద్కర్ సమాజ్ ఫౌండర్ పిటిఎం శివప్రసాద్ తో పాటు



బౌద్ధులు అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాస్వామ్యం కల్పించిన హక్కు ప్రకారం శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే జిల్లా ఎస్పీ ఆదేశాలను అందుకున్న మదనపల్లి పోలీసులు రెచ్చిపోయి నిరసనకారులను పోలీస్ స్టేషన్ లో ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్బంధించి ఆపై మూడు కేసులు బనాయించడం సరికాదన్నారు. జరిగిన సంఘటనపై ప్రజలు ఫిర్యాదు చేస్తే దానిపై సమగ్ర విచారణ జరిపి దోషులను పట్టుకొని శిక్షించాల్సింది పోయి తప్పు చేసిన వారిని వదిలి న్యాయం చేయమని నిరసన తెలుపుతున్న నాయకులపై తప్పుడు కేసులు బనాయించడం చూస్తుంటే పోలీసులు ప్రజాస్వామ్యంలో మానవ హక్కులను ఉల్లంఘించడమేనని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ విషయంలో అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్య సాగర్ నాయుడు పౌర హక్కులను కాపాడాల్సింది పోయి అప్రజాస్వామికంగా వ్యవహరించి శిబిరాన్ని ధ్వంసం చేయాలని ఆదేశాలు ఇవ్వడం సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని ఆరోపించారు. ఇప్పటికైనా పోలీసులు బుద్ధ విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఉన్మాదులను పట్టుకునే దిశగా విచారణ కొనసాగించాలని, దళిత నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తేయాలని కోరారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విగ్రహాలపై దాడి చేసి ధ్వంసం చేస్తూ కులాలకు మతాలకు చిచ్చులు పెడుతున్న మతోన్మాదులపై కఠిన చర్యలు తీసుకునే విధంగా ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే దేశ ,రాష్ట్రాల్లో దళితుల హక్కులు హరిస్తూ విపరీతమైన దాడులు చేస్తున్నారని వీటన్నిటికీ ప్రభుత్వాలు, కారణమన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ శెట్టి, సురేష్, ప్రసాద్, శివాజీ, మొగిలమ్మ, జై లక్ష్మి, వెంకటరమణ. శివ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాతృమూర్తి
# బొజ్జల బృందమ్మ జన్మదిన వేడుకలు



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై11:** శ్రీకాళహస్తి మాజీ మంత్రి దివంగత బొజ్జల గోపాల కృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ జన్మదిన సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్ , వారి మిత్ర బృందం ఆధ్వర్యంలో స్థానిక పెళ్లి మండపం వద్ద అన్నదాన కార్యక్రమం జరిగింది,ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధు లుగా బొజ్జల బృందమ్మ,బొజ్జల రిషీతా రెడ్డి విచ్చేసి పేరుపేరునా స్థానికులను, నాయకులను,కార్యకర్తలను పలకరిస్తూ సుమారు1000 మందికి పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ 73వ సంవత్సరం సందర్భంగా శుక్రవారం రోజు పట్టణంలో తన అభిమానులు అన్నదాన కార్య క్రమం చేపట్టడం అనాథలు, అభాగ్యులకు ఆకలి తీర్చే ప్రక్రియ అని కొనియాడడం జరిగింది. అదేవిధంగా స్వర్గీయ గోపాల కృష్ణారెడ్డి పాలనను శుక్రవారం రోజు సుధీర్ రెడ్డి శాసనసభ్యుడిగా ఎన్నికై సంవత్సరం కాలం అయిన సందర్భంలో తనతండ్రి అడుగుజాడల్లో నడుస్తూ అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టడం జరిగిందని ఎక్కడ రాజీ పడని విధంగా అభివృద్దే ప్రథమధ్యేయంగా ముందుకెళ్తూ తండ్రికి తగ్గ తనయుడిగా శ్రీకాళహస్తీశ్వ రాలయంలో అవినీతి, అక్రమాలను ప్రక్షాళన చేస్తూ, నెలసరి ఆదాయాన్ని గణనీయంగా పెంచే దిశగా అడుగులు వేయడం ఆహ్వానించదగ్గ విషయం అని,అదే విధంగా ప్రభుత్వ వైద్యశాలపై ప్రత్యేక శ్రద్ధవహించి రోగులకు మెరుగైన వైద్యం, అక్కడ మౌలిక వసతులను కల్పించి రోగులపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వైద్యులకు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇస్తూ వారి వద్ద నుంచి నెలసరి డేటాను తీసుకుంటూ ప్రత్యేక శ్రద్ధ వహించడం చాలా ఆనందదాయకమని తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గడిపూడి విజయ్ కుమార్, కంటా రమేష్, కన్నలి ప్రతాప్ రెడ్డి, వాకచర్ల గుర్రప్ప శెట్టి, బాలు ఢిల్లీ బాబు, మల్లీశ్వరమ్మ, సుమతి, పరుచూరి వివేక్ గౌడ్, కోరా రాకేష్, శ్రీనివాసులు రెడ్డి, డివి నారాయణ, కోట్టే అనిల్, ఆర్ముగం, మొద్దు రాజేష్, మొద్దు సురేష్,మొద్దు లోకేష్,మహేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## బొజ్జల బృందమ్మ జన్మదినం కోటేశ్వరబాబు దాతృత్వం
# విద్యార్థులకు విద్యాసామగ్రీ పంపిణీ



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 11:** శ్రీకాళహస్తి ప్రముఖ సంఘ సేవకులు, ఆంధ్రశ్రీ అవార్డు గ్రహీత, ఏపీయూడబ్ల్యుజే రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు తన దాతృత్వాన్ని చాటుకున్నారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి మాతృమూర్తి బొజ్జలబృందమ్మ జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు విద్యసామగ్రి పంపిణీకి శ్రీకారం చుట్టారు. తొలిరోజు పట్టణంలోని తుఫాన్ సెంటర్‌లోని అల్లిమడుగు, భరద్వాజ కాలనీ, ప్రాజెక్టు వీధిలోని ప్రభుత్వ పాఠశాలలో ఒకటో తరగతి నుండి ఐదో తరగతి వరకు చదివే 217 మంది విద్యార్థినీ విద్యార్థులకు పలకలు, నోటుపుస్తకాలు వంటి విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. ఇది వరకు పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రిని అందించిన విషయం తెలిసిందే. ఆ సమయంలోనే విద్యాసంవత్సరం ప్రారంభంకాగానే విద్యాసామగ్రి అందిస్తామని ప్రకటించిన మేరకు కోటేశ్వరబాబు ఈ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బడుగు బలహీన వర్గాల విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే స్ఫూర్తితో మహిళా సంక్షేమానికి పెద్దపీత వేస్తున్న ఆయన మాతృమూర్తి బొజ్జల బృందమ్మ జన్మదినాన్ని శుభదినంగా భావించి విద్యాసామగ్రి పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా కోటేశ్వరబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి స్ఫూర్తి, బృందమ్మ, రిషితారెడ్డి ఆశీస్సులతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. ఈ విద్యాసంవత్సరంలో విద్యాసామగ్రిని వెయ్యి మందికి పంపిణీ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. విద్యతోనే పేదరికం దూరమని. ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సాలపాక్షి నవీన్, పవన్, షేక్ మస్తాన్, పురుషోత్తం, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపట్నంలో
# "సుపరిపాలనలో తొలి అడుగు"

**కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జులై 11.౦**



కోట మండలంలోని కొత్తపట్నం పంచాయతీలో "సుపరిపాలనలో తొలి అడుగు" శుక్రవారం ఎస్సీ సెల్ అధ్యక్షులు "తిరుమూరు మురళి ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ ప్రచారం కార్యక్రమం మొదలు పెట్టారు ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ విజయం సాధించి ఏడాది పురస్కరించుకొని రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఏడాది సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం మొదలు పెట్టింది ఆంధ్ర రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐటీ మంత్రి నారా లోకేష్ బాబు సూచనలు మేరకు గూడూరు శాసనసభ్యులు "డా!! పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు ఏడాదిలో సుపరిపాలన కార్యక్రమంలో భాగంగా,ప్రతి ఇంటికి వెళ్లి, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మన రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందింది, ఎలక్షన్ సమయంలో ఇచ్చిన హామీలలో తల్లికి వందనం,ఎన్టీఆర్ భరోసా పెన్షన్, దీపం పథకం,యువతకు ఉద్యోగ అవకాశాల్లో 16,347 డీఎస్సీ పోస్టులు,నోటిఫికేషన్ ఇచ్చి ఎగ్జామ్ పెట్టిన ఘనత "విజనరీ నాయకుడు" చంద్రబాబు నాయుడు అని అన్నార మత్స్యకారులు వేట నిషేధ సమయంలో వారికి 20000 రూపాయలు ఇచ్చి ఆదుకున్న ప్రభుత్వం హామీల్లో భాగంగానే ఆగస్టు 15 నుంచి స్త్రీలకు ఫ్రీ బస్సు మొదలవుతుందని అదేవిధంగా ప్రతి రైతులకు వారి అకౌంట్లో 20000 రూపాయలు వేసే కార్యక్రమం కూడా జరుగుతోందని అన్నారు నిరుపేదలు రోజు కూలికిపోయి 300 నుంచి 500 సంపాదిస్తే దానిలో భోజనం ఖర్చు 100 అవుతుండేది మిగిలిన డబ్బులతో వారి కుటుంబం లినడిచేది కష్టంగా ఉండేది. వారికోసం "అన్న క్యాంటీన్ " పేదల ఆకలి తీర్చడానికి తీసుకురావడం జరిగిందని ఇంతకుముందు వైసిపి పరిపాలనలో ఎక్కడ చూసినా గుంతలు రోడ్లు ఉండేవి ప్రయాణం చేయడానికి భయపడేవారు, ఇప్పుడు ఎక్కడ చూసినా గుంతల రహిత రోడ్లుగా చేస్తున్న%అ% ప్రభుత్వం మన తెలుగుదేశం ప్రభుత్వం అని ఆయన తెలిపారు ఈ కార్యక్రమ%శీ% లో తిరుపతి పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి, 33వ యూనిట్ కో కన్వీనర్ ఇన్నమాల అనొక్ కొత్తపట్నం పంచాయతీ ప్రధాన కార్యదర్శి నాయకులు చెన్నపట్నం శ్రీనివాసులు , కోట మండల జనసేన ఉపాధ్యక్షులు కావలి అనొక్ కొత్తపట్నం పంచాయతీ జనసేన నాయకులు కావలి చిరంజీవి, 163 వ బూత్ కో కన్వీనర్ ఇంగిలాల సురేష్ కొత్తపట్నం పంచాయతీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకమైన ఓటరు జాబితా తయారీకి తగు చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ సుమిత్



**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 11:** పారదర్శకమైన ఓటరుజాబితా తయారీకి తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లాకలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతి నిధులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా పటిష్టంగా ఉండేలా ప్రతిదశలో జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజల అభ్యంతరాలు, సవరణలపై సమగ్రంగా స్పందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సూచనలు, అభిప్రాయాలు తెలియజేశారు. ఈ సమావేశంలో డిఆర్ ఓ మోహన్ కుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# క్షణికావేశాలతో వివాదాలకు పాల్పడవద్దు
## హద్దుమీరితే చర్యలు తప్పవు శ్రీకాళహస్తి టూ టౌన్ సీఐ నాగార్జున్ రెడ్డి



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 11:** శ్రీకాళహస్తి ధర్మరాజుల తిరునాళ్లలో తలెత్తిన వివాదంలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో జరిగిన గొడవకు సంబంధించి కేసులు నమోదుచేశాం. వారిని రిమాండ్‌కు తరలించాం.ఈ సంఘటనను దృష్టిలో ఉంచుకుని క్షణికా వేశాలతో వివాదాలకు పాల్పడవద్దు. హద్దు మీరారంటే ఉపేక్షించేది లేదు. ప్రజా జీవనానికి,శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే తాటతీస్తామంటూ రౌడీషీటర్లకు శ్రీకాళహస్తి టూ టౌన్ సీఐ నాగార్జున్ రెడ్డి హెచ్చరికలు జారీ చేశారు. వీఎంపల్లి, ఎం ఎంవాడ,మంచినీళ్ల గుంట ప్రాంతాలకు చెందిన పలువురు రౌడీషీటర్లకు శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాలతో శ్రీకాళ హస్తి డీఎస్పీ నరసింహామూర్తి సూచనల తో జరిగిన, ఈ కౌన్సిలింగ్‌లో సీఐ మాట్లా డుతూ రౌడీషీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంటుందని,ప్రవర్తనను మార్చుకోవాలని సూచించారు. నేరం చేసినా, చేయించినా మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. రౌడీ షీటర్ల కార్యకలాపాలపై ఆరాతీశారు. అంతకు ముందు వీఎంపల్లి ప్రాంతంలో గురువారం రాత్రి డీఎస్పీ ఆధ్వర్యంలో పోలీసు బలగాలతో కవాతు నిర్వహించారు.ఎంఎంవాడ, మంచినీళ్ల గుంట ప్రాంతాల్లో గస్తీ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా స్థానికులకు నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించి అవగాహన కల్పించారు.

# తుడా నిధులతో జ్యోతి నగర్ ను అభివృద్ధి చేస్తాం

**రేణిగుంట, జులై 11 (వెలుగు న్యూస్):** తుడా నిధులతో జ్యోతి నగర్ లో మరింత అభివృద్ధి చేస్తామని శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రేణిగుంట గ్రామపంచాయతీలోని జ్యోతి నగర్ కు విచ్చేసిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి టిడిపి పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా శాలువాతో సన్మానించి ఘనంగా స్వాగతం పలికారు. సుపరిపాలన తొలి అడుగులో భాగంగా ఇంటింటికి అభివృద్ధి కరపత్రాలు ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ తుడానిధులతో జ్యోతి నగర్‌ను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై ప్రజలకు వివరించి ఇచ్చిన హామీలన్నీ పరిష్కరిస్తామని స్పష్టం చేసారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా రాష్ట్రంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జోరుగా సాగుతోందని ఆనందం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలియజేశామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ కూటమి ప్రభుత్వం నెరవేర్చిందని అన్నారు. తల్లికి వందనం, దీపం పథకం, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, రైతు సంక్షేమం, ఉచిత సిలిండర్లు,యువతకు ఉద్యోగాల కల్పన వంటి కీలక కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిందని ఆయన పేర్కొన్నారు. జ్యోతి నగర్ ప్రధాన సమస్యలన్నింటినీ అతి త్వరలోనే నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. వర్షం పడితే జ్యోతి నగర్ నీటిమయం అవుతుందని తుడా నిధులతో రెండు నెలల జ్యోతి నగర్ ను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. రోడ్ల సమస్య డ్రైనేజీ సమస్య ప్రధానంగా ఉన్నాయని వాటి పై అధికారులకు దృష్టి సాధించమని అధికారులకు తెలిపారు. సుపరిపాలన అందిస్తూ కూటమి ప్రభుత్వం తొలి అడుగు పూర్తి చేసుకుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రేణిగుంట తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, విద్యుత్ శాఖ అధికారులు డి ఈ చంద్రశేఖర్, ఏ డి ఈ రమేష్, ఏ ఈ పుణ్యకోటి, లైన్మెన్ గోవిందరాజులు, టిడిపి నాయకులు బాబు, కొరియర్ రవి, అనసంపల్లి నాదముని రెడ్డి, సీనియర్ నాయకులు మునస్వామి నాయుడు, పట్టణ ముస్లిం మైనార్టీ నాయకురాలు హమీదా, బాబు, శంకరయ్య, మేరీ, విద్యాసాగర్, పుష్పనాదం, అంబి యాదవ్, శంకర్ రెడ్డి, ఎల్లమ్మ గుడి చైర్మన్ ఏలుమలై రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# అన్నదాత సుఖీభవ అర్హుల జాబితా విడుదల



**గుడుపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 11:** కుప్పం నియోజకవర్గం గుడుపల్లి మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో అన్నదాత సుఖీభవ అర్హుల జాబితా ను ప్రదర్శించడమైనది. వ్యవసాయధికారి రాజ్యలక్ష్మి తెలి పారు. ఆమె మాట్లాడుతూ రైతులు అర్హులు అవునా కాదా స్టేటస్‌ను చెక్ చేసుకోవడానికి అన్నదాత సుఖీభవ వెబ్ పేజీ నందు చెక్ స్టేటస్‌లో ఆధార్ నెంబర్ ద్వారా తెలుసు కోవచ్చును లేదా రైతు సేవ కేంద్రాలలో ప్రదర్శించిన అర్హుల జాబితాలో కూడా తెలుసుకోవచ్చని తెలిపారు .అర్హులై ఉండి జాబితాలో నమోదు కాని రైతులు, రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి ఈనెల 13వ తేదీ లోపల గ్రీవెన్స్ నమోదు చేసుకోవాలి.జూన్ నెల 30వ తేదీ వరకు వెబ్‌ల్యాండ్‌లో ఉన్నటువంటి రైతుల రికార్డులను అన్నదాత సుఖీభవ పథకం కొరకు అనుసంధానం చేయడం జరిగిందని తెలిపింది. పట్టాదారు పాస్ పుస్తకంకు ఆధార్ తప్పుగా నమోదు అయిఉంటే తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదిం చాలని రైతులకు సూచించారు.

# శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**వెదురు కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై11:** పెరుమాళ్ళపల్లి శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో రోజువారి జరిగే మండల అభిషేక పూజా కార్యక్రమంలో భాగంగా ఈనాటి ఉభయ దాతలు కానాల రాజారెడ్డి కుటుంబ సభ్యులు చిన్నయ్య గారి చెంగారెడ్డి కుటుంబ సభ్యులు మరియు బోడి రెడ్డి వేణు రెడ్డి కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమం జరిగినది.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh.
Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143